కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 20 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## సమ సమాజ స్థాపనే కేవీపీఎస్ లక్ష్యం...

- కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి రమేష్




3

# మండలానికో నమునా ఇందిరమ్మ ఇల్లు...





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్దలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు పద్దతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిశీలన సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం కమిటీ ఏకగ్రీవం

- ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి, కార్యదర్శిగా నెల్లూరి

2



## నేటి గ్రామీణ క్రీడాకారులే... రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు

- ప్రముఖ డాక్టర్ జీ ఆర్ గ్రీష్మ..

5





5

## లంకా సాగర్ నుంచి కట్లేరుకు నీరు విడుదల చెయ్యాలి

## గంగాధరని నాగేశ్వరరావు ఆశయ సాధనకై ఉద్యమిస్తాం



**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం అభివృద్ధికై జీవితాంతం సమరశీల కార్యకర్తగా పనిచేసే ఎర్రజెండాను కడవరకు మోసిన గంగాధరిని నాగేశ్వరరావు ఆశయ సాధనకై ఉద్యమిస్తామని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. బుధవారం విశ్వనాథపల్లిలో జరిగిన దశదినకర్మలో ఆయన పాల్గొని పూలమాల వేసి నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వనాథపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుండి పోరాడటమే కాకుండా అరాచక శక్తుల నుంచి పార్టీని కాపాడడంలో ముందున్నాడని నిర్బంధాలు కేసులు ఎన్ని ఎదురైనా వెరవకుండా పార్టీ అభివృద్ధి లో కీలకపాత్ర పోషించినది గంగాధరని వారి కుటుంబమని ఆయన తెలిపారు ఏ ఆశయ సాధన కోసం అయితే గంగాధర్ ని నాగేశ్వరరావు పోరాడారు పనిచేశారు ఆ ఆశయ సాధనకై కార్యకర్తలు అంకితం కావాలని పిలుపునిచ్చారు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి ప్రజల దైనందిన సమస్యలపై కూడగట్టి పోరాటాలు నిర్వహించడమే గంగాధర్ ని నాగేశ్వరరావుకు ఇచ్చే నిజమైన నివాళి అని భద్రం పేర్కొన్నారు. ఈ నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య ,వల్లభనేని మురళి, శాఖ కార్యదర్శి ఎస్ కే సైదులు, సీనియర్ నాయకులు ఇమ్మడి నరసయ్య, మేస్త్రి సైదులు, వడ్డే రవి వారి కుమారులు గంగాధరిని రవి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె కేసు కొట్టివేత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిపిఐ , సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులపై సి.సి.124/2020 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా 55 రోజులు కొనసాగిన సమ్మె ప్రభుత్వం స్పందించని కారణంగా మహిళా కండక్టర్ నీరజా ఖమ్మంలో తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటాబాబు, తాజుద్దీన్ లతో పాటు ఆర్టీసీ ఉద్యోగ కార్మిక సిబ్బంది మృతి చెందిన నీరజా మృతదేహాన్ని తీసుకొని ఖమ్మం కలెక్టరేట్ (పాత) వద్దకు తీసుకొచ్చి నీరజా కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గంటల కొద్ది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులపై అక్రమ కేసులు పెట్టారని నాటి నుండి నేటి వరకు సుధీర్ఘంగా ఐదు సంవత్సరాల పాటు ఖమ్మం పస్ట్ ఎడిషన్ సివిల్ కోర్టులో వాదనలు జరిగాయన్నారు. ఈ కేసుకు సంబంధించి ఓరుగంటి శేషగిరిరావు, ఏడునూతల శ్రీనివాసరావు లు నాయకుల తరుపున తమ వాదనలు వినిపించగా వాదనలు విన్న ఖమ్మం కోర్టు పస్ట్ ఎడిషన్ జర్జి రజని తుది తీర్పు వెల్లడిస్తూ కేసు కొట్టేశారు. ఈ కేసులో బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మంద వెంకటేశ్వర్లు, చోటాబాబా, తాజుద్దీన్ లకు సహాకరించిన న్యాయవాదులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం కమిటీ ఏకగ్రీవం

- **ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి, కార్యదర్శిగా నెల్లూరి**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా టీఎన్జీవోల సంఘం భవనంలో టీఎన్జీవో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్, వసతి గృహ సంక్షేమ అధికారుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి గౌస్ హష్మీ ఆధ్వర్యంలో



ఖమ్మం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కె.దుర్గాప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భ ంగా జరిగిన వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశంలో 2025-2028 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కోటపాటి రుక్మారావు, కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటేశ్వర రావు, ట్రెజరర్గా కంభం.తిరుపతిరావు, వైస్ ప్రెసిడెంట్ లు గా కె.వీరభద్రరావు, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.కోమలి, జాయింట్ సెక్రటరీలుగా కె.వెంకటేశ్వరరావు, ఆర్.నాగరాజు, పి.మాధురి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.నాగమణి పబ్లిసిటీ సెక్రటరీ జి.వినోద, స్పోర్ట్స్ సెక్రటరీ ఐ.జోస్న , ఆఫీస్ సెక్రటరీ టీ.స్టాలిన్, ఈసీ మెంబర్లుగా జి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటకృష్ణ, పి.కృష్ణ కిరణ్, జై.నరసింహారావు లు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా



అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారులకు సమస్యలు అధికంగా ఉంటాయి కావున మీరందరూ సంఘటితంగా ఉండాలని, సంఘానికి సేవ చేసిన వ్యక్తులకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని, ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందిస్తూ ఉద్యోగ సమస్యలు పరిష్కారంలో ఫోరం నాయకులు ముందుండాలని, వసతి గృహ సంక్షేమ అధికారులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే టీఎన్జీవోస్ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారుల ద్వారా అలాంటి సమస్యలను సరైన రీతిలో పరిష్కరిస్తామని తెలిపారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని తెలియజేశారు.

ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హష్మి మాట్లాడుతూ హాస్టల్స్ కి సంబంధించి డైలీ మెనూ విషయంలో కానీ, డైట్ బిల్లలకు సంబంధించిన విషయాల్లో గాని, ఇతర సమస్యల్లో గానీ ఎప్పటికప్పుడు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారి దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి అతి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు తాళ్లూరి. శ్రీకాంత్, వై.రమేష్, కరణ్ సింగ్, బి.చంద్రశేఖర్, రాధాకృష్ణ, శ్రీధర్ సింగ్, వై.శ్రీనివాసరావు, అశ్లాం, ఎన్.విజయ, యం.విరన్న, కృష్ణ, హాస్టల్ ఫోరమ్ రాష్ట్ర సెక్రటరీ మాధవ్ గౌడ్, ముజాహిద్, మహేందర్ శ్రీనివాస్, భద్రీ ప్రసాద్ ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ,వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఐదవ వర్ధంతి

- **నిబద్ధత కలిగిన ఆదర్శ నేత కామ్రేడ్ వేదగిరి**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు నేత అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలని, సమాజంలో అసమానతలు, దోపిడీ, పేదరికం, కష్టాలు, కన్నీళ్లు ఉన్నంతకాలం వాటికి వ్యతి రేకంగా ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరా డటానికి కమ్యూనిస్టులు, ఎర్రజెండా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడెపుడి వెంకటేశ్వరరావు భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీపీ అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు ఐదవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా అమరజీవి కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు చిత్రపటానికి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి



భూక్యా వీరభద్రం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అద్యక్షతన జరిగిన వర్ధంతి సభలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆదర్శ నేత వేదగిరి శ్రీనివాసరావు అనేక కూలి పోరాటాలు, భూమి పోరాటాలకు నాయకత్వం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని కొనియాడారు. వైరా డివిజన్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక కన్వీనర్ గా స్టడీ సర్కిల్ నిర్మాణం, నిర్వహణలో అమరజీవి కామ్రేడ్ వేదగిరి మార్కు మరువలేనిదని, నిత్యం అధ్యా యం ప్రాదాన్యత వివరిస్తూ ముఖ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యావంతులను వ్యక్తిగతంగా కలిసి స్టడీ సర్కిల్ కు హాజరు పరిచేవారని అన్నారు. పార్టీలో అనేక ఆటుపోట్లు ఎదురైనా సందర్భంలో నికరంగా నిలబడి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, రాజకీయాలలో స్వచ్ఛత మిగిలే ఉందన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పిస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అంకితభావంతో జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. విలువలు లేని రాజకీయాలు నడుస్తున్న నేటి తరుణంలో నిబద్ధతతో వేదగిరి ఆశయాల సాధన కోసం మనం అందరం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వేదగిరి శ్రీనివాసరావు సతీమణి వేదగిరి కళావతి, మచ్చా మణి, గుడిమెట్ల రజిత, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాద రావు, షేక్ జమాల్ సాహెబ్, హరి వేంకటేశ్వ రరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, అనుమోలు రామారావు, కామినేని రవి, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తం, బెజవాడ వీరభద్రం, అమరనేని కృష్ణ, రుద్రాక్షుల నరశింహాచారి, వడ్లమూడి మధు, ఓర్సు సీతారాములు, దేవుళ్ళ కృష్ణా, వేల్పుల మైఖేల్, సామినేని నరశింహారావు, పాసంగులపాటి చలపతిరావు పాల్గొన్నారు.

# హమాలీ వర్కర్స్ మహాసభను జయప్రదం చెయ్యండి

**●హమాలి అండ్ మిల్ వర్కర్స్ నాలుగో రాష్ట్ర మహాసభ పోస్టరావిష్కరణ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను ఖమ్మంలో ఫిబ్రవరి 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని 19న వైరాలో బుధవారం పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్( టి యు సి ఐ అనుబంధం ) రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాలలో అమాలే అండ్ విల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై, గ్రానైట్ మార్బుల్ ప్రభుత్వ,ప్రైవేటు గోదాంల్లో , మార్కెట్, రైల్వే, ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్, బజార్ హమాలి, జట్టు ముఠా,కళాసి దడవాయి, పేరుతో వీరిని పిలుస్తారని, రైస్ మిల్, ఆయిల్ దాల్ విత్తన శుద్ధి జిన్నింగు స్పిన్నింగ్ బిల్లులో పనిచేసే ఆపరేటర్స్, హ మాలి, దినసరి, మహిళా కూలీలుగా, గుమస్తాలుగా, కార్మికులుగా పనుల్లో కొనసాగుతా



రని ఆయన అన్నారు. ఎగుమతులు దిగుమతులు నిలపు దల చేస్తే,ఎక్కడ పని అక్కడ ఆగిపోతుంద ని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కు లు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందా లు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. పని భద్రత, హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీస్థితిలో కార్మికులు జీవిస్తున్నారని అన్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కు లు కల్పించాలని అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలుఇచ్చినా గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులకు, ఎమ్మె ల్యేలకు, అధికారుల దృష్టికి తెచ్చినా గత ప్రభుత్వాలు పట్టి ంచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎలక్షన్లో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, హమాలి అండ్ బిల్ కార్మికు లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కనీస వేత నాలు నేటి ధరలకు అనుగు ణంగా కనీస వేతన జీవోలు సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావిం చారనీ, కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచి ందనీ, కనుక తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేప్ బోర్డు ఏర్పాటు చేసి నేటి ధరల కు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపా యలను ఉండే విధంగా రూపా ందించాలని, పిఎఫ్ ఈఎస్ఐ వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని, మరణించిన వారి కి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు. హమాలి అండ్ మిల్లు వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని తీసు కురావా లని, పెండింగు జీవోలను విడుదలచేయాలని, కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలిపివేలన డిమాండ్ చేశారు.

# సమ సమాజ స్థాపనే కేవీపీఎస్ లక్ష్యం...

**● కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి రమేష్**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

సమ సమాజ స్థాపనే కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) లక్ష్యమని కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దళిత కాలనీలో బస చేశారు. దళిత కాలనీలో బస చేసేందుకు వచ్చిన బృందానికి కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి రమేష్ మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల అవుతున్న నేటికీ సమాజంలో దళితులపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.మతోన్మాద పార్టీలు కులం, వమతం,



ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి, ప్రజల మధ్య వైశ్యమ్యాలు సృష్టిస్తూ తమ పబ్బం గడుపుక్కుం టున్నాయని విమర్శించారు. మనుషులంతా కులం, మతం, ప్రాంతం అనే బేధాలు లేకుండా సోదర భావంతో మెలగాలని సూచించారు. మోడీ అధికారం చేపట్టాక దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. మనుషులంతా ఐక్యంగా ఉండి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.కేవీపీఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి సత్ఫలితాలు పొందామని, భవిష్యత్తులో అంతరాలు లేని సమాజం కోసం కేవీపీఎస్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఈనెల 23న ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట బైపాస్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు డివిజన్ కేవీపీఎస్ మహాసభకు నియోజకవర్గం లోని దళితులంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ హాజరవు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అరేంపుల ఉప్పలయ్య, పగిడిపల్లి వెంకటరావు, పెండ్యాల సుమతి, మడిపల్లి వెంకన్న, మల్లెబోయిన రాజశేఖర్, పగిడిపల్లి ఉపేందర్, గుంటి వెంకటరత్నం, ఐద్వా నాయకులు టేకుమట్ల సీతమ్మ,గజ్జి భారతమ్మ, దుంపల గ్రేస్ మణి,రాజేశ్వరి,సావిత్రి,సైదమ్మ,సరస్వతీ,వాణి, వీరమ్మ, స్వర్ణ,ఉష,ఉమ,లక్ష్మీ, పద్మ, అనసూర్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ నామ

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం నాడు తెలంగాణ భవన్, హైదరాబాద్ లో జరిగింది. ఈ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో పాటు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు హాజరయ్యారు.




## పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం1టౌన్ బిజెపి పార్టీ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన ముస్తఫా నగర్, గుర్రాల బొమ్మల సెంటర్ నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు బేతి సుభాష్ రెడ్డి , సన్నే ఉదయ్ ప్రతాప్, శీలం పాపారావు లు పాల్గొని పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల వయసులోనే యుద్ధ భూమిలో 300 పై చిలుకు యుద్ధాలు చేసి చరిత్రలో నిలిచిన వీరుడు అని కోయడారు. అధ్యక్షులు గడీల నరేష్ స్థానిక 1 టౌన్ నందు ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వాన్ని కొరతమని తెలుపినారు. అలాగే హిందువుల ఆరాధ్య దైవం మరాఠా యోధుడు భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఎలుగెత్తి చాటిన మహా యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సరస్వతి, శేఖర్, వీరభద్రం, సుధాకర్ , రాజేష్ గుప్తా, కిరణ్, ప్రసాద్, వీరాస్వామి, వెంకట్, శివ, రిగాన్, శ్రీకృష్ణ , సతీష్, టౌన్ నాయకులు శ్యామ్ రాము, ఖాదర్, జగదీశ్, ఫణికుమారి, మాధురి, నాగమణి, స్వర్ణ, పాపారావు, సాయిరాం, శంకర్, మణికంఠ, రామారావు , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులు అర్పించిన డాక్టర్ శీలం పాపారావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

7వ డివిజన్ ఖానాపురం శివాజీ సెంటర్ నందు చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో డాక్టర్ శీలం పాపారావు పాల్గొని శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలు వేసి మాట్లాడారు. చిన్నతనంలోనే వెన్నపాలు, ఉగ్గుపాల, పౌరుషం తో కన్న దేశం కోసం పోరాడి, హిందూ ధర్మాన్ని కాపాడి, భరతమాత మొఘలుల లో ఖడ్గం చేత పట్టి, మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టి ఒక మహా సామ్రాజని స్థాపించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సుధాకర్, కొమిలి శ్రీనివాస్ రావు, అల్లిక అంజయ్య, శ్యామ్ రాథోడ్, అంకతి పాపారావు, ఈదుల వీరభద్రం, కృష్ణ నాయక్, కొమ్ము భాస్కర్, ఖానాపురం చత్రపతి శివాజీ మహారాజ్ సంకల్ప యూత్ సభ్యులు, ఏబీవీపీ నాయకులు మరియు ఖానాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలోఈనెల 26 27 28 న రెండు రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు సందర్భంగా క్రీడాకారులు క్రీడా అభిమానులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దూసరి నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు మంత్రి తుమ్మల చొరవ తీసుకోవాలి

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఏన్కూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రత్యేక చొరవ చూపాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం ఏన్కూరు మిర్చి మార్కెట్ ను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ మిర్చి రైతులకు వైరస్, తెగుళ్ళు, నల్లి మూలంగా నష్టం జరిగింది అని మరోవైపు మార్కెట్లో సరైన ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతులుపై ఆధారపడి మిర్చి సాగు చేయాల్సి వచ్చిన నేపథ్యంలో అంతర్జాతీయ ఎగుమతులు ఎగుడు దిగుడుపై రైతులకు సరైన అవగాహన లేకపోవడం, నూతన వైరస్, తెగుళ్ళు, వాతావరణ మార్పులు మూలంగా సంభవిస్తున్న నష్టం , సరైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ధరల నియంత్రణ లేకపోవడం రైతులను బలితీసుకుంటున్న పరిస్థితుల్లో సమగ్ర మిర్చి సాగు విధానం రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉంది అన్నారు, మిర్చి పంటను ఆహార పంట గా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరల పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి కింటాకు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరారు, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని, మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలనే డిమాండ్స్ జిల్లా మంత్రులు స్పష్టమైన వైఖరి బహిరంగ పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏన్కూరు మండల కార్యదర్శి దొంతిబోయిన నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా లక్ష్మా, నెల్లపట్ల వెంకటేశ్వరరావు,డి వెంకటేష్, పి వెంకన్న రైతులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన

- **పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం**
- **ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

- **డి.వై.ఎస్.ఓ సునీల్ రెడ్డి**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వహణలో ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఆరోగ్యానికి మంచిదని, ప్రతి రోజూ ఏదో ఒక ఆట ఆడుతూ ఉంటే ఉత్సాహంగా ఉంటారని, యువత సోషల్ మీడియా, మొబైల్స్ కి దూరంగా ఉండి మైదానం కి దగ్గరగా ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా యువతకు చాలా ముఖ్యమని వివరించారు. నెహ్రూ యువకేంద్ర మరియు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఖమ్మం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నందు గెలుపొందినవారికి విశిష్ట అతిథి స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ ఉదయ్ కుమార్, ఆత్మీయ అతిథి నెహ్రూ యువ కేంద్ర అకౌంట్ ఆఫీసర్ కమరతపు భాను చందర్, కోచ్ అక్బర్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన మళ్ళీ గెలుపు కోసం ప్రయత్నించడం వల్ల తప్పకుండా గెలుస్తారని, మంచి ప్రణాళిక శిక్షణా ఉంటే గెలుపు కచ్చితంగా మీ వెంట ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పి.డి లు మనోహర్, యూనిస్, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమా శంకర్, ఉపాధ్యక్షులు లింగనబోయినా సతీష్, కార్యదర్శి సారిక ఉపేందర్, కోశాధికారి అవులూరి సౌమ్య, సభ్యులు నెమలికొండ వంశీ, కాశిమల్ల శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం రన్నింగ్ మహిళా విభాగం పొల్ల నవ్య ( విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఖమ్మం), పురుషుల విభాగం బి.నాగరాజు (గాయత్రీ డిగ్రీ కళాశాల, ఖమ్మం), షటిల్ మహిళా విభాగం ఎస్.నందిని ( జాగృతి యువతి మండలి, ఖమ్మం), పురుషుల విభాగం నెమలికొండ సంతోష్ ( గాయత్రి డిగ్రీ కళాశాల, ఖమ్మం).

# ఎంపీ వద్దిరాజుకు సత్కారం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జే.ఏన్.వెంకట్ ల నాయకత్వాన సంఘం అధ్యక్షుడు దుద్దుల తిరుపతి, ఉపాధ్యక్షుడు మరిశెట్టి ఆదిరెడ్డి, కోశాధికారి మాసం రమేష్ తదితర ప్రముఖులు బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గుర్రాల రమేష్, బత్తుల సంజీవ్, పుప్పాల రమేష్,సుక్క సాగర్, సూరా శ్రీను, పుప్పాల రాజశేఖర్, సురా సాయిరెడ్డి, పుప్పాల సందీప్ తదితరులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.



# నేటి గ్రామీణ క్రీడాకారులే... రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు

- ప్రముఖ డాక్టర్ జీ ఆర్ గ్రీష్మ..







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేటి గ్రామీణ స్థాయి క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులనీ, భవిష్యత్తులో భారత్ తరపున ఆడే విధంగా కృషి చేస్తూ...ఈ క్రీడల్లో రాణిస్తూ పలు క్రీడాకారులకు ఆదర్శంగా నిలువాలని ప్రముఖ గైనిక్ సర్జన్ డాక్టర్ జీ ఆర్ గ్రీష్మ అన్నారు. బుదవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్ లో సింగరేణి, కొత్తగూడెం రూరల్ జట్ల మ్యాచ్ ను టాస్ వేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ఆమె ప్రారంభించారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు తన క్రీడా నైపుణ్యతను చాటుతూ.. భవిష్యత్ లో మన దేశం తరపున ఆడాలని ప్రముఖ వైద్యురాలు గైనిక్ సర్జన్ డాక్టర్ గ్రీష్మ ఆకాంక్షించారు.. యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, క్రీడల్లో క్రీడాకారులు గాయాలపాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆమె కోరారు.. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలి పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీ అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను డాక్టర్ గ్రీష్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ డాక్టర్ గ్రీష్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు రాజేష్ , భరత్, లింగేష్, రాజా రమేష్, యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు.

**కిన్నెరసాని పాల్వంచ జట్టుపై..కొత్తగూడెం జట్టు గెలుపు**

టాస్ గెలిచిన కిన్నెరసాని పాల్వంచ టీమ్ తొలుత బ్యాటింగ్ చేసి 16 ఓవర్ల లో 9 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేశారు కెప్టెన్ గా బాధ్యతలు వ్యవహరి ంచిన భైరవ్ సర్కార్ 20 బంతుల్లో 35 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రూరల్ జట్టు 14 ఓవర్లలో 133 పరుగులు చేసి విజయాన్ని సాధించారు.బెస్ట్ బౌలర్ గా నిలిచిన అశోక్ 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నారు. స్టార్ పెర్ఫోమేర్ నవీన్ 20 బంతుల్లో 4 ఫోర్లు 1 సిక్స్ తో 29 పరుగులు చేశారు. శ్రీనివాస్ 24 బంతుల్లో 29 పరుగులు చేశారు.

## పొదిల పార్వతి కుటుంబానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సంతాపం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఈ నెల 18న అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం పరామర్శించారు. చిత్రపటా నికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ప్రసాద్ రెడ్డిని చూసి పొదిల పాపారావు కన్నీరు పెట్టుకోగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హెూమ్స్ శ్రీనివాస్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, విప్లవ్ , ప్రసాద్, ఉపేందర్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

హిందువుల ఆరాధ్య దైవం, హిందు కాషాయ వీరులకు స్ఫూర్తి, 16 సంవత్సరాల వయసులోనే కోటను జయించిన వీరుడు, దాదాపుగా 300 పై చిలుకు యుద్ధాలను జయించిన మారాట ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈరోజు నాగులవంచ గ్రామం మెయిన్ సెంటర్లో చింతకాని మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి, పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు గారు వచ్చారు.వారు మాట్లాడుతూ తన పరిపాలనలో నీచులు మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే, అతి కిరాతకంగా శిక్షించే వాడని, మహిళలకు ఎంతో ధైర్యంగా, ఒక పెద్ద అన్నగా శివాజీ ఉండేవారని, యువత చత్రపతి శివాజీ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనగాని రామారావు, కుందాం అనంతరెడ్డి, వందనం సర్పంచ్ కొరిపెల్లి శ్రీను,చింతల తాతరావు, చింతల కృష్ణ, బక్క సత్యమూర్తి, జొన్నలగడ్డ రామారావు, పసుపులేటి శ్రీను,చింతల నరేష్, హేమంత్ యువకులు మంద నాగ, సంపత్, సాయి మహేష్, శివ,ఖాసీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లంకా సాగర్ నుంచి కట్లేరుకు నీరు విడుదల చెయ్యాలి





- కట్లేరు సిల్ట్ తీసి స్థిరీకరణ పెంచాలి...

**ఎర్రుపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎర్రుపాలెం మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ, రైతు సంఘం ఆధ్వర్యంలో మామునూరు గ్రామ వరి, మొక్కజొన్న పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపియం పార్టి,రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ కట్లేరు ఆయకట్టు కింద వేలది ఎకరల మొక్కజొన్న,వరి పొలాలు సాగు జరుగుతుందని కట్లేరులో నీరు లేక పొలాలు నెర్రేలు భారి పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని సాగు చేస్తున్న రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని వెంటనే లంకా సాగర్ ద్వారా కట్లెరుకు నీరు వదిలి పంటలను ఆదు కోవాలన్నారు. లంక సాగర్ ద్వారా కట్లేరుకు నీళ్లు వదలాలని కట్లేరు సిల్టు తీసి స్థిరీకరణ పెంచి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. పాలకులు పట్టించుకోకపోతే రైతంగానికి వలసలే దిక్కంటూ వాపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు రైతాంగా సమస్యలను పట్టించుకోకుండా హడావుడి చేస్తే ప్రయోజనం ఏముందాని ప్రధానంగా మధిర నియోజక వర్గ%శీ%కు సాగునీరు తాగునీరు సమస్య లేకుండా పరిష్కరించాలని లేనిపక్షంలో రైతాంగాన్ని, ప్రజన్లను సమీకరించి ప్రత్యేక్ష ఆందోళన,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, కన్నెబోయిన శ్రీనివాసరావు, గొల్లపూడి నారాయణ అమల మోక్షానందం, కొమ్మినేని రామారావు శీలం రంగారావు, వెంకటేశ్వరరావు, బాపయ్య గోపి, నాగేశ్వరరావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీ రామ సహాయం బర్త్ డే వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్లమెంట్ సభ్యులు శ్రీ రామశాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బాలసాని లక్ష్మీనారాయణ, సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి నిండు నూరేళ్ళు ఆయు రారోగ్యా లతో అష్టైశ్వర్యాలతో తలతూగాలని, వారు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని తద్వార కాంగ్రెస్ పార్టీ పటిష్టత పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,మద్దినేని సూర్యకుమారి, ఎంపీ కార్యాలయ ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్ గారు,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,యువజన కాంగ్రెస్ అద్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ గారు,ప్రతిభరెడ్డి, పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ముస్తఫా, కోసూరి శ్రీనివాస్, భూక్యా సురేష్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు క్రాంతి, నవాజ్, బలుసు లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.